కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న రాజారెడ్డి, నాయకులు

వరద నష్టాన్ని జాతీయ విపత్తుగా ప్రకటించాలి

జనగామ చౌరస్తా, సెప్టెంబర్ 12: ఇటీవల రాష్ట్రంలో భారీ వర్షం, వరదలకు జరిగిన నష్టాన్ని జాతీయ విపత్తుగా కేంద్ర ప్రభుత్వం ప్రకటించాలని డిమాండ్ చేస్తూ గురువారం కలెక్టరేట్ ఎదుట సీపీఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ధర్నా చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే, పార్టీ జిల్లా కార్యదర్శి సీహెచ్ రాజారెడ్డి మాట్లాడుతూ.. వరద బీభత్సం వల్ల రాష్ట్రంలో భారీగా ప్రాణ, ఆస్తి నష్టం జరిగిందన్నారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే రూ.10వేల కోట్ల నిధులు రాష్ట్రానికి విడుదల చేయాలన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు పాతూరి సుగుణమ్మ, ఆది సాయన్న, మంగళంపల్లి జనార్దన్, సొప్పరి సోమయ్య, సదానందం, ప్రశాంత్, అరుణ, శ్రీశైలం, సఖీ, యాకూబ్, మల్లేశం, ఐలయ్య, రాజు, వీరస్వామి, లక్ష్మయ్య, నగేశ్, నాగరాజు పాల్గొన్నారు.

సోమేశ్వర ఆలయానికి పచ్చన్న పటలం బహూకరణ

సోమేశ్వరస్వామి ఆలయంలో పచ్చన్న పటలం అందజేసిన దాతలు

పాలకుర్తి, సెప్టెంబర్ 12: మండల కేంద్రంలోని స్వయంభూ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి క్షీరగిరి క్షేత్రానికి పచ్చన్న పటలం (నైవేద్యం తెర)ను దాతలు గురువారం బహూకరించారు. ఆలయంలో స్వామికి మహానైవేద్యం, అన్నపూజ, విశేష అలంకరణ, సమయంలో వినియోగించడానికి ఆరుద్రోత్సవ దాతలు ప్రత్యేకంగా తయారు చేయించిన పచ్చన్న పటలం ఆలయానికి సమర్పించినట్లు ఈవో మోహన్‌బాబు తెలిపారు. కార్యక్రమంలో ఆలయ సూపరింటెండెంట్ కొత్త పల్లి వెంకటయ్య, ముఖ్య అర్చకుడు దేవగిరి అనిల్‌శర్మ, సిబ్బంది పాల్గొన్నారు.

పీహెచ్‌సీని తనిఖీ చేసిన డీఎంహెచ్‌వో

మెడికల్ గదిని పరిశీలిస్తున్న డీఎంహెచ్‌వో రవీందర్‌గౌడ్

కొడకండ్ల, సెప్టెంబర్ 12: మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని డీఎంహెచ్‌వో రవీందర్‌గౌడ్, డ్రిస్ట్రిక్ట్ సర్వేలైన్స్ అధికారి భాస్కర్ గురువారం సాయంత్రం ఆకస్మిక తనిఖీ చేశారు. ల్యాబ్, రికార్డులు, ఓపీ రిజిష్టర్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానిక డాక్టర్ హరికృష్ణ బిల్డింగ్, ఫాన్స్ రిపేర్లు, ఎలక్ట్రిసిటి ఇబ్బందులు, వాటర్ లీకేజీ ఇబ్బందుల గురించి వివరించారని, డీఎంహెచ్‌వో సానుకూలంగా స్పందించారని తెలిపారు. సీబీపీ అనలైజర్, అన్ని విషజ్వరాలకు పరీక్షలు ఆరోగ్య కేంద్రంలో చేయడంపై ల్యాబ్ టెక్నీషియన్ రఘుపతిని అభినందించారు. సిబ్బందితో మాట్లాడారు.

నేడు మెగా వైద్యశిబిరం

స్టేషన్‌ఘన్‌పూర్, సెప్టెంబర్ 12: మండల కేంద్రంలోని దళిత కాలనీలో ప్రభుత్వ దవాఖాన ఆధ్వర్యంలో శుక్రవారం మెగా వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు డాక్టర్ జనార్దన్ ఒక ప్రకటనలో తెలిపారు. స్థానిక ఆర్‌సీఎం చర్చి, ఎస్సీ, బస్తీలో పీహెచ్‌సీ ఆధ్వర్యంలో ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు వైద్య శిబిరం ఉంటుందన్నారు. జ్వరం, వివిధ అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న వారు ఈ వైద్యశిబిరంలో చికిత్స చేయించుకోవాలన్నారు.

17న ప్రజాపాలన దినోత్సవ వేడుకలు

కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా

జనగామ చౌరస్తా: సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ రిజ్వాన్ బాషా, పక్కన అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్, డీసీపీ రాజమహేంద్రనాయక్

జనగామ చౌరస్తా, సెప్టెంబర్ 12: జిల్లాలో ఈ నెల 17న ప్రజా పాలన దినోత్సవాలు ఘనంగా నిర్వహించాలని కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా అన్నారు. గురువారం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్‌హాల్‌లో వేడుకలపై అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్, వెస్ట్‌జోన్ డీసీపీ రాజమహేంద్రనాయక్‌తో కలిసి నిర్వహించిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలతో పాటు విద్యా సంస్థల్లో ఉదయం 9.30 గంటలకు జాతీయ జెండాను ఆవిష్కరించాలన్నారు. కలెక్టరేట్‌లో ఉదయం 10 గంటలకు ముఖ్య అతిథి చేతుల మీదుగా జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఉంటుందన్నారు. ఇందులో భాగంగా ముఖ్య అతిథి అమరవీరులకు నివాళులర్పించడంతో పాటు పోలీసుల గౌరవ వందనం స్వీకరిస్తారని తెలిపారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయని, జిల్లా అధికారులు ప్రణాళికాప్రకారం పనిచేయాలన్నారు. అన్నిశాఖల అధికారులు సమన్వయంతో ఉత్సవాల విజయవంతానికి కృషి చేయాలన్నారు. సమావేశంలో ఏసీపీ పార్థసారథి, డీసీఎస్‌వో సరస్వతి, డీఎంసీఎస్ హాతీరామ్, కలెక్టరేట్ ఏవో మన్సూరీ పాల్గొన్నారు.

అర్బన్ పీహెచ్‌సీ తనిఖీ

జిల్లా కేంద్రంలోని ధర్మకంచ అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని గురువారం కలెక్టర్ రిజ్వాన్ బాషా ఆకస్మికంగా తనిఖీ చేశారు. రోగులకు ఇవ్వడానికి నిల్వ చేసిన మందులతోపాటు ఔట్ పేషెంట్, ఉద్యోగుల హాజరు రిజిస్టర్‌ను పరిశీలించి మాట్లాడారు. రోగులకు మెరుగైన వైద్యం అందించాలని, వైద్యులు, సిబ్బంది 24 గంటలు దవాఖానలో అందుబాటులో ఉండాలన్నారు. ఔషధ నిల్వలు ఎప్పటికప్పుడు సరిచూసుకోవాలని, జ్వర పీడితులను గుర్తించడానికి ఆశ వర్కర్లతో ఇంటింటి సర్వే చేసి నివేదిక సమర్పించాలన్నారు. అవసరమైన వారికి రక్తపరీక్షలు చేసి చికిత్స అందించాలని పేర్కొన్నారు. దవాఖాన, పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలన్నారు.

ధరణి దరఖాస్తులు పరిష్కరించాలి

ధరణి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలని కలెక్టర్ రిజ్వాన్ బాషా అన్నారు. కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో ధరణి, ఎల్ఆర్ఎస్ దరఖాస్తులపై అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రోహిత్ సింగ్‌తో కలిసి నిర్వహించి సమావేశంలో కలెక్టర్ మాట్లాడారు. ధరణి దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి పెండింగ్ లేకుండా పూర్తి చేయాలన్నారు. నివేదికలు స్పష్టంగా ఉండాలని, సరైన డాక్యుమెంట్‌ను జతచేసి పంపించాలన్నారు.ఎల్ఆర్ఎస్ దరఖాస్తు ప్రక్రియలో మరింత వేగం పెంచాలని, రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు సమన్వయంగా పనిచేయాలన్నారు. జిల్లాలోని అన్ని రేషన్ దుకాణాలను ప్రతి మంగళవారం తహసీల్దార్లు, డిప్యూటీ తహసీల్దార్లు, ఆర్ఐలు తప్పనిసరిగా పరిశీలించాలని ఆదేశించారు. విజిట్ చేసిన నివేదికలను ఆర్డీవోలకు సమర్పించాలన్నారు. మీ సేవా కేంద్రాల ద్వారా వచ్చే దరఖాస్తులను సైతం వీలైనంత త్వరగా పరిష్కరించాలన్నారు.

28న ఓటరు జాబితా ప్రదర్శించాలి

జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో ఈ నెల 28న ముసాయిదా తుది ఓటరు జాబితాను ప్రదర్శించాలని కలెక్టర్ రిజ్వాన్ బాషా అన్నారు. కలెక్టరేట్ నుంచి ఎంపీడీవోలు, ఎంపీవోలతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ మాట్లాడారు. జిల్లాలోని 281 జీపీల పరిధిలో 2,576 వార్డులున్నాయని, పురుష ఓటర్లు 2,02,981, మహిళా ఓటర్లు 2,06,573, ఇతరులు నలుగురు, మొత్తం 4,09, 558 మంది ఓటర్లు ఉన్నట్లు పేర్కొన్నారు. ఓటరు జాబితాపై ఈ నెల 14 నుంచి 21 వరకు అభ్యంతరాల స్వీకరణ, 18న వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించాలన్నారు. 26లోపు మార్పులు, చేర్పులు, తొలగింపుల ప్రక్రియ చేపట్టి 28న తుది ఓటరు జాబితాను పంచాయతీ కార్యాలయాల ఎదుట ప్రదర్శించాలన్నారు. అలాగే సీజనల్ వ్యాధులు వ్యాపించకుండా ప్రతి గ్రామంలో పారిశుధ్య పనులు నిర్వహించాలని, విష జ్వరాలపై ప్రజలకు అవగాహన కల్పించేలా చర్యలు చేపట్టాలని సూచించారు. వీసీలో జడ్పీ సీఈవో సరిత, డీపీవో స్వరూప, ఈడీఎం గౌతమ్‌రెడ్డి పాల్గొన్నారు.

విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలి

జనగామ రూరల్: విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని కలెక్టర్ రిజ్వాన్ బాషా అన్నారు. గురువారం మండల పరిధి చౌడారంలోని కస్తూర్బా బాలికల పాఠశాల, గ్రామంలోని రేషన్ షాపు, సఖీ కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలో మరుగుదొడ్లను పరిశీలించి ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలన్నారు. వంట గదిని శుభ్రంగా ఉంచాలని, నాణ్యమైన సరుకులు వినియోగించాలని సంబంధిత నిర్వాహకులను ఆదేశించారు. మధ్యాహ్న భోజన నాణ్యత గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో వివిధ సౌకర్యాలపై ఆరా తీశారు. పదో తరగతి ఫలితాల్లో 10జీపీఏ తప్పనిసరిగా సాధించాలన్నారు. నూరుశాతం ఫలితాలతో జిల్లాకు మంచిపేరు తీసుకురావాలని సూచించారు. అనంతరం రేషన్ షాపులో ధరల పట్టికను కచ్చితంగా ప్రదర్శించాలని, ప్రజలకు ఎట్టి పరిస్థితుల్లో అసౌకర్యం కలిగించొద్దన్నారు. సఖీ కేంద్రాన్ని సందర్శించి నిస్సహాయ స్థితిలో ఉన్న మహిళలకు అండగా నిలుస్తూ వారికి ధైర్యం చెప్పాలన్నారు.

నేడు కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

హాజరుకానున్న ఎమ్మెల్యే రాజేశ్వర్‌రెడ్డి

తరిగొప్పుల, సెప్టెంబర్ 12: మండల కేంద్రంలోని రైతువేదిక వద్ద శుక్రవారం జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి చేతుల మీదుగా లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేయనున్నట్లు బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పింగిళి జగన్‌మోహన్‌రెడ్డి తెలిపారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. చెక్కులు మంజూరైన లబ్ధిదారులు సకాలంలో వేదిక వద్దకు ఆధార్, రెవెన్యూ స్టాంపు తీసుకుని రావాలని కోరారు. కార్యక్రమానికి బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు హాజరు కావాలన్నారు.

ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి ఇంటిపై దాడి హేయమైన చర్య

మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

జనగామ రూరల్, సెప్టెంబర్ 12: బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి ఇంటిపై ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ అనుచరులు దాడి చేయడం హేయమైన చర్య, ఈ దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని బీఆర్ఎస్ మండల కార్యదర్శులు ఎడ్ల శ్రీనివాస్, నిమ్మల స్వామి ముదిరాజ్ అన్నారు. గురువారం వారు విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ప్రజాస్వామ్యంలో విమర్శలు, ప్రతి విమర్శలు ఉంటాయని, అవి తీవ్రస్థాయికి తీసుకెళ్లడం కాంగ్రెస్‌కే దక్కిందన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో ఫ్యాక్షన్ రాజ్యం నడుస్తున్నదన్నారు. ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ, పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై న్యాయపరంగా పోరాడుతున్న కౌశిక్‌రెడ్డిని టార్గెట్ చేయడం దారుణమన్నారు. ఇలాంటి దాడులకు బెదరమని, తాము తలుచుకుంటే ప్రతిఘటన ఇంతకన్న ఎక్కువగా ఉంటుందని హెచ్చరించారు. డానియల్, విజయ్ పాల్గొన్నారు.

డ్రైవింగ్ శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

జనగామ చౌరస్తా, సెప్టెంబర్ 12 : జిల్లాలోని ఎస్సీ నిరుద్యోగ అభ్యర్థులకు లైట్ మోటార్ వెహికల్ (ఎల్ఎంవీ), హెవీ మోటార్ వెహికల్ (హెచ్ఎంవీ)లో డ్రైవింగ్ శిక్షణ ఇచ్చేందుకు అర్హుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా ఎస్సీ కార్పొరేషన్ ఈడీ మాధవీలత ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ షెడ్యూల్డ్ కులాల సేవ సహకార అభివృద్ధి కార్పొరేషన్ లిమిటెడ్ హైదరాబాద్ (టీజీఎస్ఎస్‌సీడీసీ) సంస్థ ఆధ్వర్యంలో అభ్యర్థులకు 38 రోజుల నైపుణ్యాభివృద్ధి శిక్షణ ఉంటుందన్నారు. పదో తరగతి పూర్తి చేసి, 18 నుంచి 35 ఏళ్ల వయసున్న నిరుద్యోగులు అర్హులన్నారు. ఎంపికైన వారికి అవసరమైన చోట లాడ్జింగ్, బోర్డింగ్‌తో పాటు బస్‌పాస్ సౌకర్యం కూడా అందిస్తున్నట్లు పేర్కొన్నారు. శిక్షణ పూర్తి చేసిన వారికి ఉచితంగా లెర్నింగ్, శాశ్వత డ్రైవింగ్ లైసెన్స్ ఇస్తామని, ఆసక్తిగల అభ్యర్థులు ఒరిజినల్, జిరాక్స్ ఆధార్‌కార్డు, కులం, నివాసం, ఆదాయం, ఎస్సెస్సీ మెమో, టీసీతో ఈ నెల 20లోపు కలెక్టరేట్‌లోని ఎస్సీ కార్పొరేషన్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

సీతారాం ఏచూరికి ఘన నివాళి

సీతారాం ఏచూరి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న సీపీఎం నాయకులు

జనగామ చౌరస్తా, సెప్టెంబర్ 12 : కమ్యూనిస్ట్ పార్టీ (మార్క్సిస్ట్) అఖిల భారత ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ సీతారాం ఏచూరి గురువారం అనారోగ్యంతో ఢిల్లీలో మృతి చెందగా, జిల్లాలో బీఆర్ఎస్, సీపీఎం, సీపీఐ నాయకులు ఆయన చిత్రపటం వద్ద నివాళులర్పించారు. సీపీఎం జిల్లా కార్యాలయంపై ఎర్రజెండాను అవనతం చేశారు. అనంతరం అంబేద్కర్ చౌరస్తాలో నివాళులర్పించి సంతాప సభ నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ.. విద్యార్థి దశ నుంచి జాతీయ కార్యదర్శి స్థాయి వరకు సీతారాం ఏచూరి అంచెలంచెలుగా ఎదిగారని కొనియాడారు. ఆయన ఆశయాలను కొనసాగిస్తామని నినాదాలు చేశారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి, సీపీఐ కార్యదర్శి సీహెచ్ రాజారెడ్డి, పట్టణ కార్యదర్శి జోగు ప్రకాశ్, నాయకులు బొట్ల శ్రీనివాస్, దస్తగిరి, విజేందర్, దేవదానం, కల్యాణి, సందీప్ పాల్గొన్నారు.

డీటీగా ఖాసీంనాయక్

జఫర్‌గఢ్, సెప్టెంబర్ 12: జఫర్‌గఢ్ డిప్యూటీ తహసీల్దార్‌గా బానోత్ ఖాసీం నాయక్ గురువారం బాధ్యతలు స్వీరించారు. ఇక్కడ పని చేసిన హరిప్రసాద్ ఉద్యోగోన్నతిపై తహసీల్దార్‌గా సూర్యాపేట జిల్లాకు బదిలీపై వెళ్లారు. ఈ క్రమంలో తరిగొప్పుల డీటీగా పని చేసిన ఖాసీంనాయక్ బదిలీపై జఫర్‌గఢ్‌కు వచ్చారు. ఈ సందర్భంగా డీటీ ఖాసీంనాయక్‌కు తహసీల్దార్ శంకరయ్య, కార్యాలయ సిబ్బంది అభినందనలు తెలిపారు. ఖాసీంనాయక్ మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాల్లో రెవెన్యూ సమస్యల పరిష్కారానికి ఉన్నతాధికారుల సూచనల మేరకు కృషి చేస్తానని, ప్రజలు సహకరించాలని కోరారు.

నేటి నుంచి పలు స్టేషన్లల్లో రైళ్లకు హాల్టింగ్

కాజీపేట, సెప్టెంబర్ 12: కాజీపేట-బల్లార్ష, కాజీపేట-విజయవాడ మార్గంలో శుక్రవారం నుంచి పలు రైళ్లకు పలు ముఖ్య స్టేషన్లల్లో ఆరు నెలలపాటు ప్రయాణికుల సౌకర్యార్థం హాల్టింగ్ సౌకర్యాన్ని కల్పిస్తున్నట్లు దక్షిణ మధ్య రైల్వే అధికారులు తెలిపారు. దానాపూర్ ఎక్స్‌ప్రెస్ రైలును జమ్మికుంట, పుణె-కాజీపేట-పుణెల మధ్య నడిచే వారాంతపు రైలుకు మంచిర్యాల రైల్వే స్టేషన్, నాగర్‌సోల్ ఎక్స్‌ప్రెస్ రైలుకు మహబూబాబాద్ రైల్వే స్టేషన్‌లో హాల్టింగ్ కల్పిస్తున్నట్లు తెలిపారు. వీటితో పాటుగా హైదరాబాద్-సిర్‌పూర్ కాగజ్ నగర్-హైదరాబాద్‌ల మధ్య నడిచే కాగజ్‌నగర్ ఎక్స్ ప్రెస్, శాతవాహన, ఇంటర్‌సిటీ రైళ్లను చర్లపల్లి రైల్వే స్టేషన్‌లో నిలుపుతున్నట్లు చెప్పారు. ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని రైల్వే అధికారులు కోరారు.

కృష్ణమాచార్యను సన్మానిస్తున్న సాహిత్య వేత్తలు

పోతన స్ఫూర్తితో ముందుకు సాగాలి

పాలకుర్తి, సెప్టెంబర్ 12 : పోతన అస్థిత్వ చిహ్నాలైన చారిత్రక ఆధారాలను కాపాడుకుంటూ పోతన అందించిన కావ్యాలు జీవన వైవిధ్యం ద్వారా అందించిన సందేశాన్ని స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలని చరిత్ర పరిశోధకుడు, ఆధ్యాత్మికవేత్త కేవీ కృష్ణమాచార్య అన్నారు. గురువారం మండల పరిధి బమ్మెరలోని పోతన స్మారక మందిరంలో పోతన సాహిత్య కళావేదిక, పోతన గ్రంథాలయం ఆధ్వర్యంలో బమ్మెర పోతన భాగవత ఉద్భవదినాన్ని ఘనంగా నిర్వహించారు. సాహిత్య కళావేదిక అధ్యక్షుడు మాన్యపు భుజేందర్ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా కృష్ణమాచార్య, కవి అంకాల సోమయ్యతో కలిసి వారు మాట్లాడారు. పోతన చూపిన భక్తిమార్గాన్ని అనుసరిస్తే ఎలాంటి సమస్యలు ఉండవన్నారు. బమ్మెర వారసత్వ సంపదను కాపాడుకోవడానికి ఐక్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. అనంతరం కృష్ణమాచార్యను సాహిత్య వేత్తలు సన్మానించారు. కార్యక్రమంలో దేవసాని ఉపేందర్, సోమ అశోక్, కొత్తోజు నాగాచారి, జలగం నాగభూషణం, దేవసాని నరేశ్, దారా శంకరయ్య, హెచ్ఎం ముచ్చింతల రామ్మోహన్‌రావు, పెంతల అశోక్, సోమ సత్యం, జోగు సుదర్శన్, పోతన భజన బృందం సభ్యులు పాల్గొన్నారు.

గణేశ్ నిమజ్జనానికి ఏర్పాట్లు చేయాలి : ఆర్డీవో

నిమజ్జన ఏర్పాట్లపై అధికారులకు సూచనలిస్తున్న ఆర్డీవో వెంకన్న

స్టేషన్ ఘన్‌పూర్, సెప్టెంబర్ 12: గణేశ్ నిమజ్జనానికి ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆర్డీవో డీఎస్ వెంకన్న అధికారులకు సూచించారు. గురువారం డివిజన్ కేంద్రంలోని పుట్టలమ్మకుంట వద్ద ఏర్పాట్లను వివిధ శాఖల అధికారులతో కలిసి పరిశీలించారు. వినాయక నిమజ్జనంలో ఎలాంటి అవాంచనీయ ఘటనలు జరగకుండా, ఉత్స వ కమిటీలకు ఇబ్బందులు కలుగకుండా విద్యుత్, క్రేన్, గజ ఈతగాళ్లను ఏర్పాటు చేయాలన్నారు. చెరువుల వద్దకు పిల్లలను రానీయొద్దని, నిమజ్జనాన్ని విజయవంతం చేయాలన్నారు. ఆయన వెంట తహసీల్దార్ వెంకటేశ్వర్లు, ఎంపీడీవో విజయశ్రీ, సీఐ జీ వేణు, ఇరిగేషన్ ఏఈ యాసర్, ట్రాన్స్‌కో ఏఈ చంద్రమోహన్, ఆర్ఐ రవీందర్, పంచాయతీ కార్యదర్శులు లింగయ్య, సత్యం తదితరులు ఉన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED HOSPITAL STAFF

jobs Apply Now!

★LAB TECHNICIANS-BOYS,
★PHARMACY BOYS (మందుల షాపు)
★OT BOYS కావలెను. సంప్ర : Guardian Hospital, Mulugu 'X' Road, Warangal. 12 to 2 PM.
NTW-0427

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా వివాదించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777618
WARANAGAL
9182777556
9182777557
JAYASHANKAR BHUPALPALLY
9182777559
MULUGU
9182777135
MAHABUBABAD
9182777554
JANGAON
9182777565

జీపీ సిబ్బంది ఆగయ్య మృతికి సంతాపం

బచ్చన్నపేట, సెప్టెంబర్ 12: మండలంలోని పోచన్నపేట జీపీలో సఫాయిగా పనిచేస్తున్న పడిగం ఆగయ్య మృతి చెందడంపపై సంఘం సంతాపం ప్రకటించింది. కార్యదర్శి వెంకట్, మాజీ సర్పంచ్ గట్టు మంజులా మల్లేశం, ఎంపీటీసీ మామిడి అరుణా ఐలయ్య, జీపీ ఉద్యోగుల సంఘం మండల శాఖ, పంచాయతీ సిబ్బంది ఆగయ్య మృతదేహంపై పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మృతుడి కుటుంబానికి పంచాయతీ తరపున కార్యదర్శి వెంకట్ రూ.10 వేల ఆర్థిక సాయం అందజేశారు. పంచాయతీ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు మురళి, జేఏసీ సభ్యులు కొమురెల్లి శ్రీనివాస్, సభ్యులు ప్రభాకర్, బాబుగౌడ్, అన్వర్, లలిత, శ్యామల, శ్రీనివాస్, ఏసోబు, నాగయ్య, శ్రీనివాస్, శేఖర్, సురేశ్, రాజిరెడ్డి, దయాకర్, కిష్టయ్య, శ్రీను, లక్ష్మి పాల్గొన్నారు.

'రాష్ట్రస్థాయి సాఫ్టబాల్'కు తిమ్మంపేట విద్యార్థులు

జఫర్‌గఢ్, సెప్టెంబర్ 12: మండలంలోని తిమ్మంపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎం జస్వంత్, ఎల్ చరణ్, టీ నిఖిల్, పీ నిఖిత, ఎల్ దీపిక, టీ రిషిత ఈ నెల 11న జిల్లా కేంద్రంలోని ప్రెస్టిన్ జూనియర్ కళాశాలలో నిర్వహించిన జిల్లాస్థాయి సాఫ్టబాల్ పోటీల్లో పాల్గొన్నారు. ప్రతిభ చాటి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు ఉపాధ్యాయులు తెలిపారు. ఈ సందర్భంగా గురువారం పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విద్యార్థులను పాఠశాల శాశ్వత దాత చాడ ప్రవీన్‌రెడ్డి, హెచ్ఎం డీ షారోని, ఉపాధ్యాయులు అభినందించారు. తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు.

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులు

గణనాథుడికి 516 రకాల నైవేద్యాలు

పాలకుర్తి, సెప్టెంబర్ 12: గణేశ్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా మండల కేంద్రంలోని రాజీవ్‌చౌరస్తాలో గజానన ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విగ్నేశ్వరుడికి గురువారం భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు. అనంతరం ప్రత్యేకంగా తయారు చేసిన 516 రకాల ప్రసాదాలను నైవేద్యంగా స్వామికి సమర్పించారు. మహిళలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి కుంకుమార్చన నిర్వహించారు. కార్యక్రమంలో గజానన ఉత్సవ సమితి కమిటీ అధ్యక్షుడు తమ్మి రమేశ్, గౌరవ అధ్యక్షుడు చారగొండ్ల ప్రసాద్, రాపాక సోమశేఖర్, దేవసాని కృపాకర్, సత్తిబాబు, భాను, రాపాక ఉదయ్, భాస్కర్, సభ్యులు పాల్గొన్నారు.

గణనాథుడికి 516 రకాల ప్రసాదాలను నైవేద్యంగా సమర్పించిన భక్తులు

ఐలమ్మ పోరాటంపై మాట్లాడే హక్కు బీజేపీకి లేదు

పాలకుర్తి, సెప్టెంబర్12: వీరవనిత చాకలి ఐలమ్మ పోరాటం గురించి మాట్లాడే హక్కు బీజేపీకి లేదని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గస భ్యుడు సింగారపు రమేశ్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని చాకలి ఐలమ్మ భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నైజాం, రజాకారుల పాలనలో భూములను వారి చేతుల్లో ఉంచుకొని ప్రజలను దోపిడీకి గురి చేస్తున్న క్రమంలో ప్రజలను ఏకం చేసి పోరాడడంతో పాటు కమ్యూనిస్టు పార్టీ ఎర్రజెండా పోరాటాల ఫలితంగా తెలంగాణ ప్రాంతంలో 10లక్షల ఎకరాల భూమిని పేదలకు పంచి పెట్టిన చరిత్ర కమ్యూనిస్టులదన్నారు. ఈ పోరాటం దేశంలో భూ సంస్కరణలు రావడానికి నాంది ఫలికిందన్నారు. ఇంతటి మహత్తర పోరాటాన్ని బీజేపీ వక్రీకరించడం సరైన పద్ధతి కాదన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి ఏ మాత్రం సంబంధం లేని బీజేపీ ఐలమ్మ పోరాటం, వర్ధంతి సభలపై మాట్లాడడం విడ్డూరంగా ఉన్నదన్నారు. సమావేశంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు చిట్యాల సోమన్న, మండల కార్యదర్శి మాచర్ల సారయ్య తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న రమేశ్

రికార్డులు అప్‌డేట్ చేయాలి : ఎంపీడీవో

రికార్డులను పరిశీలిస్తున్న ఎంపీడీవో మల్లికార్జున్

బచ్చన్నపేట, సెప్టెంబర్ 12: మండలంలోని అన్ని జీపీల కార్యదర్శులు పంచాయతీ రికార్డులను ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేయాలని ఎంపీడీవో మల్లికార్జున్ అన్నారు. గురువారం యాప్ తనిఖీలో భాగంగా బండనాగారంలో ఆయన పంచాయతీ రికార్డులను పరిశీలించారు. అనంతరం శ్మశానవాటిక, పల్లెప్రకృతి వనం, నర్సరీ, క్రీడాప్రాంగణాన్ని పరిశీలించి మాట్లాడారు. గ్రామాలను పరిశుభ్రంగా ఉంచాలని, ప్రజలు సీజనల్ వ్యాధుల బారిన పడకుండా చర్యలు తీసుకోవాలన్నారు. నీటి ట్యాంకులను బ్లీచింగ్‌తో క్లోరినేషన్ చేయించాలన్నారు. ఆయన వెంట కార్యదర్శి భరత్‌కుమార్, కారోబార్ శ్రీనివాస్, సిబ్బంది ఉన్నారు.

రోడ్డు పనులు ప్రారంభం

లింగాలఘణపురం, సెప్టెంబర్ 12: ఇటీవల కురిసిన భారీ వర్షాలకు మండల